క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



పర్వతగిరి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియో వైద్యురాలు జోత్స్నరాణి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు జీవనశైలిలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ హేమలత, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు మమత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



దుగ్గొండి : మండల కేంద్రంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో జనవికాస కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు రమాదేవి, సంధ్య మాట్లాడారు. ప్రయాణికులు, బాటసారులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, నాయకులు బోటికె సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపురం : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా రజనీకాంత్ పలువురు ఉద్యమకారుల నుంచి బయోడేటా సేకరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫోరం మండల అధ్యక్షుడు వీరమల్ల రాములు, జిల్లా మహిళా కోకన్వీనర్ కందికట్ల జయ, నాయకులు బాల్‌రెడ్డి, వెంకన్న, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'



నర్సంపేట : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపల్లి బాబు విమర్శించారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంతోపాటు పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్ అందించాలని, పట్టణంలోని తాగునీటి ఎద్దడి నివారించాలని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీశ్, కలకోట అనిల్, ఫరీదా, వజ్జంతి విజయ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలతో కళలపై అవగాహన



హన్మకొండ కల్చరల్: శిక్షణ శిబిరాల కార్యక్రమాల ద్వారా కళలపై అవగాహన కలుగుతుందని ఎంజీఎం ఆస్పత్రి న్యూరోసర్జన్, రిటైర్డ్ ఆర్ఎంఓ డాక్టర్ బందెల మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో పేరిణి నాట్య కళా పరిచయం 45రోజుల శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. వరంగల్‌లోని రాంనాథ్‌పురి కాలనీలోని పేరిణి నృత్యాలయంలో అకాడమీ నాట్యాచార్యుడు గజ్జెల రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నటరాజ స్వామిని పూలతో అలంకరించి జ్యోతిప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అధినేత ఆడెపు వెంకటేశ్వర్లు, పేరిణి అధ్యాపకురాలు చాతరాజు నవ్యజ, అకాడమీ అధ్యక్షురాలు మోతుకూరి చంద్రకళ, మృదంగ కళాకారులు బరాడి విజయ్, శ్రీజ, వైష్ణవి, గురుదేవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం తయారీకి సిద్ధం

- ఎంఆర్‌సీకి చేరిన వస్త్రం
- మహిళా సంఘాలకు కుట్టు బాధ్యతలు



మహిళా సంఘాలకు వస్త్రం అందజేస్తున్న ఎంఈఓ రత్నమాల (ఫైల్)

నెక్కొండ : ఏటా విద్యాసంవత్సరం ముగిసే వరకు కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం అందని పరిస్థితి తెలిసిందే. ఈ ఏడాది అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ చేపడుతోంది. స్కూళ్లు తెరుచుకునే నాటికే యూనిఫాం సిద్ధం చేసి మొదటి రోజే విద్యార్థులకు అందించేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఇటీవలే మండల వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)కి వస్త్రం సరఫరా అయ్యింది. మండల స్థాయిలోని అధికారుల కమిటీ యూనిఫాం కుట్టించే మహిళా సంఘాల సభ్యులకు మండలంలోని పాఠశాలల వారీగా వస్త్రాన్ని అందజేసింది. వేసవి సెలవులు ముగిసేలోగా యూనిఫాం సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టింది. విద్యార్థులకు సరిపోయేలా యూనిఫాం కుట్టి ఇచ్చేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు.

2357 మంది విద్యార్థులకు..

మండలంలోని 46 ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ కేజీబీవీ, టీజీఆర్ఎస్ గురుకుల స్కూళ్లు ఉన్నాయి. మొత్తం 2357 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. విద్యార్థులకు మొదట దశలో ఒక్కో జత అందించనున్నారు. మండలంలో స్వయం సహాయక సంఘాలతో యూనిఫాం తయారీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో కాంట్రాక్ట్ పద్ధతిలో యూనిఫాం కుట్టించే విధానానికి స్వస్తి పలికారు. గతేడాది డీఆర్‌డీఏ ద్వారా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో యూనిఫాం కుట్టించి విద్యార్థులకు అందజేశారు. ఈ ఏడాది సైతం విద్యార్థులకు యూనిఫాం కుట్టించి పంపిణీ చేస్తారు. యూనిఫాం కుట్టించే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

అదనంగా రవాణా ఖర్చులు



ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి జత చొప్పున యూనిఫారం కుట్టేందుకు అవసరమైన మెటీరియల్ ఇస్తామని అధికారులు చెప్పినా ప్యాంట్ కోసం అవసరమైన క్లాత్ అందించారు. షర్ట్ క్లాత్ ఇంకా అందించాల్సి ఉంది. రెండుసార్లు రావాల్సి వస్తుండడంతో అదనంగా రవాణా ఖర్చులు తప్పడం లేదు. అధికారులు చొరవ చూపాలి. ఈసారి మొత్తం క్లాత్ ఒకేసారి వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

- ఎం.లావణ్య, అధ్యక్షురాలు, మహిళా సంఘం

స్కూళ్లు తెరిచే నాటికి అందజేస్తాం



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మొదటి జత పాఠశాల ప్రారంభం నాటికి అందజేస్తాం. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఎంఆర్సీకి క్లాత్ వచ్చింది. స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టిస్తాం. పాఠశాలలు తెరుచుకునే నాటికి విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

- రత్నమాల, ఎంఈఓ

సభను విజయవంతం చేయాలి



రాయపర్తి : మాట్లాడుతున్న దయాకర్‌రావు



ఖానాపురం : విరాళం అందజేస్తున్న వృద్ధులు



నర్సంపేట రూరల్ : వాల్‌పోస్టర్లతో నాయకులు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : రేపు (ఈనెల 27న) తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల నుంచి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సభకు తరలిరావాలని చెప్పారు. సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లిలో సభ వాల్‌పోస్టర్లను బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవి ఆవిష్కరించి మాట్లాడారు. సభకు వచ్చే శ్రేణులకు, ప్రజలకు తాగునీటి, ఇతర సదుపాయాల కల్పనలో బాధ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను, నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ మండల బాధ్యుడు బాల్నె వెంకన్న మాట్లాడారు. అనంతరం రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశాల్లో ఎంపీపీ జక్క అశోక్, నాయకులు కొండవీటి ప్రదీప్‌కుమార్, ములుక సాంబయ్య, బుర్ర సుదర్శన్‌గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. సభకు కార్యకర్తలు, అభిమానులు దండులా కదిలిరావాలని కోరారు. మండలం నుంచి 4 వేల మందిని తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల విరాళం

ఖానాపురం : సభ నిర్వహణ కోసం మండలంలోని బుధరావుపేటకు చెందిన వృద్ధులు సాలమ్మ, ఎల్లమ్మ రూ.2 వేల చొప్పున విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సుభాన్ బీ మౌలానా మాట్లాడారు. సభకు అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్ పాషా, రాజశేఖర్, నేలమారి నాగరాజు, రవి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం మృతులకు ఘన నివాళి



నెక్కొండ : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న రాజకీయ పార్టీల నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా పహెల్గామ్ మృతులకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు శుక్రవారం నివాళులర్పించాయి. దుగ్గొండి మండల కేంద్రంలో కాంగ్రెస్, నర్సంపేటలో సీపీఐ, నెక్కొండలో పలు పార్టీలు, చెన్నారావుపేటలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట, సంగెం, వర్ధన్నపేట, ఖానాపూర్ మండలాల్లో మజీద్ కమిటీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మసీదుల్లో నమాజ్ అనంతరం పహెల్గామ్ మృతుల ఆత్మ శాంతించాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. పలు చోట్ల నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖానాపూర్‌లో మజీద్ కమిటీ, ధర్మరావుపేటలో వీడీసీ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.



వర్ధన్నపేట : నిరసన తెలుపుతున్న ముస్లింలు



సంగెం : నిరసన తెలుపుతున్న మసీదు సభ్యులు

నిందితుడి రిమాండ్

నర్సంపేట రూరల్ : బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు. ఆయన శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. నర్సంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై పస్తం రమేశ్ ఇటీవల అత్యాచారం చేశాడు. బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

'రాజేశ్‌నాయక్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి'



వర్ధన్నపేట : స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా కొడకండ్ల మండలానికి చెందిన ఓయూ జేఏసీ నాయకుడు, రీసెర్చ్ స్కాలర్ గుగులోతు రాజేశ్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు నిమ్మాని శేఖర్‌రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం శేఖర్‌రావు మాట్లాడారు. ఎమ్మెల్యేను అవమానించేలా వ్యక్తిగత దూషణలకు పాల్పడడం తగదన్నారు. నిరాధార, అసత్య ఆరోపణలు చేసిన రాజేశ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లచ్చిరాం నాయక్, తారాబాయి తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యలు సరికాదు

ఎమ్మెల్యే నాగరాజుపై వ్యాఖ్యలు సరికాదని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజేశ్ నాయక్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కంజర్ల సమ్మయ్య, చల్ల మిథున్, మునిగాల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం నిర్వీర్యానికి బీజేపీ కుట్ర

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పర్వతగిరి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సవరణ పేరుతో నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు తెలిపారు. మండలంలోని వడ్లకొండలో పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పాదయాత్ర ర్యాలీ సందర్భంగా తొలుత స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి అనిల్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అహింస, శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకునేలా అంబేడ్కర్, మహాత్మ గాంధీ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకుపోయేలా పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కత్తి కుమారస్వామి, బాలరాజు, వల్లందాసు నర్సయ్య, రంగయ్య, కట్ట శ్రీనివాస్, చిన్న రంగయ్య, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి



నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : పాలక పార్టీలు అవలంభిస్తున్న తప్పుడు విధానాలపై అమరవీరుల స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్మిస్తామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి తెలిపారు. అమరవీరుల సంస్మరణ సభను పురస్కరించుకుని నర్సంపేట మండలంలోని మాధన్నపేటలో అమరవీరుల స్థూపానికి నాయకులు శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక ప్రజాఉద్యమాలు నిర్మితమయ్యాయని గుర్తు చేశారు. అమరుల ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, ప్రముఖ కవి యోచన, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసరెడ్డి, మంద రవి, కన్న వెంకన్న, మాసు సావిత్రి, గడ్డం నాగార్జున, రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, కనకం సంధ్య, కేశెట్టి సదానందం, మాషక్, ఎలబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు అభినందన

ఖిలా వరంగల్ : సివిల్స్ జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించిన వరంగల్ శివనగర్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్, బీజేపీ నాయకుడు శ్యామ్, శామంతుల శ్రీనివాస్ శుక్రవారం వేర్వేరుగా కలిసి అభినందించారు.

జీఓ 21లో మార్పులు చేయాలి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ నంబర్ 21లో అవసరమైన మేరకు మార్పులు, చేర్పులు చేయాలని పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ అసోసియేషన్ కేయూ బాధ్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. డాక్టరల్ ఫెలోషిప్ కలిగిన వారికి 10 మార్కులు కేటాయించాలని, యూజీసీ నిబంధనలను పరిగణలోనికి తీసుకోవాలని కోరారు.

అవగాహనతో మలేరియా నిర్మూలన



నెక్కొండ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



వర్ధన్నపేట : మాట్లాడుతున్న యాదయ్య

- పీహెచ్‌సీ వైద్యాధికారి అఖిల్

నెక్కొండ : అవగాహన పెంచుకోవడం ద్వారానే మలేరియాను నిర్మూలించగలమని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్‌సీ) వైద్యాధికారి అఖిల్ స్పష్టం చేశారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అలంకానిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహనా ర్యాలీలో ఆయన మాట్లాడారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో మలేరియా లార్వా వృద్ధి చెందే అవకాశం ఉన్న క్రమంలో సదరు ప్రాంతాలను ఎప్పటికప్పుడు డ్రై చేయాలని, నీటి నిల్వల్లో యాంటీ లార్వా మందు పిచికారీ చేయాలని చెప్పారు. దోమ తెరలు వినియోగించాలని, దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సునీత, సూపర్‌వైజర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణతో చెక్

వర్ధన్నపేట : దోమలను నియంత్రించడం ద్వారా మలేరియాకు చెక్ పెట్టొచ్చని స్థానిక సబ్ యూనిట్ అధికారి యాదయ్య తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. దోమల వ్యాప్తితోనే మలేరియా సోకుతుందని చెప్పారు. దోమల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో రాయపర్తి సీహెచ్ఓ జ్ఞాన సుందరి, సిబ్బంది రాజు, కమలా గ్రేసీ, శ్యాం సుందర్, మత్యాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర



పర్వతగిరి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ వెంకటస్వామి



ఖానాపురం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్‌చైర్మన్ హరిబాబు

- తహసీల్దార్ వెంకటస్వామి

పర్వతగిరి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. మండలంలోని నెక్కొండలో విఘ్నేశ్వర గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు మట్టి, తేమ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించాలని సూచించారు. ధాన్యం విక్రయించిన 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, చలపతిరావు, రతన్‌రావు, పంచాయతీ కార్యదర్శి అనిత, సీసీ సుధాకర్, వీఓ అధ్యక్షులు దివ్య, రమాదేవి, వీఓఏలు రాజమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

ఖానాపురం : రైతులు దళారులను ఆశ్రయించొద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు కోరారు. మండలంలోని ఖానాపురం, ధర్మరావుపేట, బుధరావుపేట, మనుబోతులగడ్డ, అశోక్‌నగర్, తదితర గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడంతోపాటు సన్నాలకు బోనస్ అందజేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆంజనేయులు, నాయకులు వెంకటప్రసాద్‌రావు, వేణు కృష్ణ, సాగర్‌రావు, ముస్తఫా, శ్రీను, సొసైటీ ఉద్యోగులు మేరుగు రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు పోరాడాలి

ఖిలా వరంగల్ : మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణకు పోరాడుదామని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మేడే దినోత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మే 1న కార్మికులు మేడే జెండాలు ఎగరవేయాలని కోరారు. కార్యక్రమంలో కందిక చెన్న కేశవులు, దండు లక్ష్మణ్, యాకోబ్, గోవర్ధన్, రమేష్, ఉప్పల రవి, తదితరులు పాల్గొన్నారు.

భూభారతిపై నేడు సదస్సు

దామెర : భూభారతి చట్టంపై నేడు (శనివారం) అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రం సమీంలోని ఏఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఉదయం 9 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య హాజరుకానున్నట్లు ఆమె వెల్లడించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాసేవలే 'ఎస్‌ఆర్‌ఆర్' ధ్యేయం

- చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి



ఆలయం వద్ద మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : మండల ప్రజలకు సేవలు అందించడమే ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాగన్నగూడెంలో గ్రామస్తుల కోరిక మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పోచమ్మ గుడి మరమ్మతు పనులను మాయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని చెప్పారు. అనంతరం రాగన్నగూడెంకు చెందిన పరుపాటి రాధమ్మ, రాయపర్తిలో పాపిడికాయల మమత ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా బాధిత కుటుంబాలను శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి నగదుతోపాటు బియ్యం, ఇతర సరుకులు అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కంది ప్రభాకర్, గారె నర్సయ్య, ఐత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, బందెల బాలరాజు, యాదగిరి, మైస వెంకటేశం, గజవెల్లి ప్రసాద్, మహేందర్‌రెడ్డి, గబ్బెట యాకయ్య, కోల సంపత్, సరికొండ రాజిరెడ్డి, కోల యాకయ్య, యాకూబ్‌రెడ్డి, మధూకర్, భిక్షపతి పాల్గొన్నారు.

'ఉపాధి' పనులను వినియోగించుకోవాలి

దామెర : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ శారద అన్నారు. మండలంలోని సీతారాంపూర్‌లో ఉపాధి పనులను ఆమె శుక్రవారం పరిశీలించి కూలీ రేట్లపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన కొలత ప్రకారం పనిచేసి కనీసం రోజులు రూ.307 కూలి వర్తించేలా పనులు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి సిరివెన్నెల, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ

ఖిలా వరంగల్ : వరంగల్ కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బొగ్గారపు రామకృష్ణ, ఇతర దాతల ఆధ్వర్యంలో 15 మంది దివ్యాంగులకు శుక్రవారం వీల్ చైర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అజీమ్, చక్రపాణి, సంపత్, సతీష్, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.